ఉమ్మడి జిల్లాలో నష్టాల్లో 117 సంఘాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: 'ఉమ్మడి గుంటూరు జిల్లాలో 117 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నష్టాల్లో ఉన్నాయి. కనీసం ఉద్యోగుల జీతభత్యాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం సిబ్బందికి సహకార బ్యాంకు, ఆప్కాబ్ సంయుక్తంగా డీఎల్ఎస్ఏ ఫండ్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వనుంది. రానున్న మూడేళ్లలో సంఘాలను బలోపేతం చేసుకునే దిశగా సొసైటీల అధ్యక్షులు, సీఈవోలు కృషి చేయాలి.. అని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజన సభ బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన భవనంలో బుధవారం జరిగింది. మల్లికార్జునరావు మాట్లాడుతూ సహకార వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంఘాల్లో పనిచేసే ఉద్యోగుల జీతభత్యాలను హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్ ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం చాలా సంఘాలు నష్టాల్లో కొనసాగుతున్నాయని, వాటికి తొలి ఏడాది పంద శాతం, రెండో ఏడాది 75 శాతం, మూడో ఏడాది 50 శాతం జీతాలు చెల్లిస్తారన్నారు. 117 సంఘాలకు డీఎల్ఎస్ఏ ఫండ్ రూ.9.93 కోట్లు అవుతుందన్నారు. బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలని సొసైటీల అధ్యక్షులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా రుణాలు ఇచ్చేశారన్నారు. రుణాల మంజూరుకు సంతకాలు చేసే సమయంలో సొసైటీల అధ్యక్షులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో ముందుచూపు లేకుండా నిర్మించిన గోదాముల వల్ల సంఘాలపై ఆర్థిక భారం పడిందని, అవి కూడా నిరుపయోగంగా ఉన్నాయన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ అధిక యూరియా వినియోగంతో కలిగే అనర్థాలు రైతులకు తెలియజేయాలన్నారు. అనంతరం 2025-26కు సంబంధించి బ్యాంకు ఆడిట్ పూర్తి కావడంతో నివేదికను సభ ఆమోదించింది. సమావేశంలో బ్యాంకు సీఈవో వి.వి.ఎస్.ఫణికుమార్, డీసీఎంఎస్ బ్రాంచి మేనేజర్ జె.వి.సుబ్బారావు, సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు. ★ పీఏసీఎస్‌కు నిధులు జమ చేస్తేనే మనుగడ సాగిస్తాయని, ఎకరా వరి పంటకు ఒక టిన్నర బస్తాల యూరియా సరిపోదని, పెంచాలని అధ్యక్షులు పేర్కొనగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఛైర్మన్, అధికారులు తెలిపారు.

మాట్లాడుతున్న బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జునరావు, పక్కన డీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు తదితరులు

APSRTC పల్లె వెలుగు

TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for **1.** Re-Construction of Damaged Compound wall on East side of Bus Depot at Parvathipuram, PPM District. **2.** Providing Electrification to relocation of Structures In ICE Bus Depot at Kakinada, Kakinada District (2nd Call). **3.** Providing C.C.Pavement at West side of Bus Depot at Ponnuru, Guntur District. **4.** Repairs and Improvements to Gents Toilet in Kavali Bus Station at SPSR Nellore District. **5.** Structural Repairs to the Ceiling and Roof Slab top surface on West side of Dormitory in Bus Station at Kadapa, YSR Kadapa District. 6. Construction of new Bus Station at Gooty, Ananthapuramu District.
For full Tender Notice please visit **"www.apsrtc.ap.gov.in"**. For Online participation please visit **"https://tender.apeprocurement.gov.in"**. **NOTE:** Bid Document download Start Date & Time: **07.07.2026, 4.00 PM**, Bid Submission Closing Date & Time : **14.07.2026, 4.00 PM.** Further details: Ph. No: 9948466588/9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO.9/CCE/APSRTC/2026-27, Dt.24.06.2026 Chief Civil Engineer, Vijayawada

లక్ష్యం చేరేనా.. సీట్లు ఖాళీనా..!

వసతిగృహాల్లో అంతంతమాత్రంగా ప్రవేశాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ప్రవేశాలు ఆశించిన మేరకు జరగడం లేదు. ప్రభుత్వం మంజూరు చేసిన సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. వేసవి సెలవుల అనంతరం ఈనెల 12న పాఠశాలలతో పాటు వసతి గృహాలు పునఃప్రారంభమైనా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థుల చేరికలు నిదానంగా సాగుతున్నాయి. దీంతో లక్ష్యం మేరకు సీట్లు భర్తీ అవుతాయా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఎక్కడెక్కడ ఎలా చేరారంటే..

★ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో పాఠశాల, కళాశాల విద్యార్థుల వసతిగృహాలు 33 ఉన్నాయి. ఒక్కో హాస్టల్‌కు 100 చొప్పున 3,300 సీట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈనెల 22వ తేదీకి 1,837 మంది ప్రవేశాలు పొందారు. మరో 1,463 సీట్లు ఖాళీలు ఉన్నాయి. ★ గుంటూరు నగరం పరివర్తన భవన్‌లోని కళాశాల విద్యార్థినుల వసతిగృహంలో అధికంగా 332 మంది చేరారు. ఈ హాస్టల్‌కు అదనంగా సీట్లు కేటాయించడంతో ఎక్కువ మందికి ప్రవేశాలు కల్పించారు. తర్వాత రాజాగార్డెన్స్ హాస్టల్-2లో 119 మంది, రాజాగార్డెన్స్ హాస్టల్-1లో 111 మంది, హయ్యర్ హాల్ కాంపౌండ్‌లోని కళాశాల హాస్టల్‌లో 108 మంది ప్రవేశాలు పొందారు. ★ అత్యల్పంగా దుగ్గిరాల బాలుర హాస్టల్‌లో 9 మంది, మంగళగిరి బాలుర హాస్టల్‌లో 12 మంది, తెనాలి బాలుర హాస్టల్‌లో 15 మంది, మంగళగిరి కళాశాల బాలుర హాస్టల్‌లో 15 మంది చొప్పున చేరారు.

ఆరు వేలకు చేరింది 2879 మందే

★ జిల్లా బీసీ సంక్షేమ శాఖకు సంబంధించి 27 హాస్టళ్లలో 2,700 సీట్లు ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికి 1,042 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. 1,658 సీట్లు ఖాళీలు ఉన్నాయి. ★ జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల 60 హాస్టళ్లలో 6 వేల సీట్లకు 2,879 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. మరో 3,121 సీట్లు ఖాళీలు ఉన్నాయి. ★ రెన్యువల్ విద్యార్థుల ప్రవేశాలు ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. కొత్తగా చేరేవారికి జులై వరకు అవకాశముంది. గడువు లోగా విద్యార్థులను చేర్చించి సీట్లు భర్తీ చేయాలని జిల్లా అధికారులు హెచ్‌డబ్ల్యూవోలకు స్పష్టం చేశారు.

నృసింహుని హుండీ ఆదాయం రూ.58.72 లక్షలు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయ హుండీలను బుధవారం తెరచి అధికారులు కానుకలను లెక్కించారు. రూ.58.72 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో సునీల్‌కుమార్ తెలిపారు. కొండపై పానకాలస్వామి ఆలయంలో రూ.26.02 లక్షలు, దిగువ సన్నిధి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో రూ.31.77 లక్షలు, ఘాట్ రోడ్డు మార్గంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.73,052 అన్నదానానికి రూ.18,011 ఆదాయం సమకూరినట్లు గతంకంటే రూ.1.12 లక్షల ఆదాయం అదనంగా సమకూరినట్లు ప్రకటించారు.

వికలాంగులకు కృత్రిమ పరికరాల పంపిణీకి శిబిరాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏఐఎంసీఓ సంస్థ సహకారంతో ఏడీఐపీ పథకం ద్వారా జిల్లాలో అర్హత, అవసరం కలిగిన ఆర్థోపెడిక్ వికలాంగులకు కృత్రిమ లింబ్స్, కాలిపర్స్ పంపిణీకి ప్రత్యేక గుర్తింపు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ వెంకటరమణప్ప బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో, 28న మంగళగిరిలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఈద్గా కమ్యూనిటీ హాల్‌లో, 29న పొన్నూరులోని ఇండోర్ స్టేడియంలో, 30న తెనాలిలోని చావాస్ ఫంక్షన్ హాలులో, జులై 1న తాడికొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, జులై 2న ఎన్టీఆర్ స్టేడియంలో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల గుర్తింపు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోకాలి పైభాగం వరకు అవయవాలు కోల్పోయిన ఆర్థోపెడిక్ వికలాంగులు మాత్రమే హాజరుకావాలని తెలిపారు. సదరం వైద్య ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, రెండు ఫొటోలు, ఫోన్ నంబరుతో శిబిరాల్లో పాల్గొనాలన్నారు. వివరాలకు 0863-2323329 నంబరును సంప్రదించవచ్చన్నారు.

సర్ పారదర్శకంగా చేపట్టాలి.. ఓటర్ల సందేహాలు తీర్చాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను పారదర్శకంగా చేపట్టాలని, ఓటరుకు ఎదురైన ప్రతి సందేహాన్ని నివృత్తి చేసి జాబితా రూపొందించాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భానుప్రకాష్ ఏటూరు సూచించారు. సర్ ప్రక్రియపై గుంటూరు కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. జిల్లాలో సర్ ప్రక్రియ, బీఎల్వోల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు. సర్ ప్రక్రియను మార్గదర్శకాలకు అనుగుణంగా గడువు లోగా పూర్తి చేయాలన్నారు. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లిన సమయంలో జాబితాలోని ఓటరు వివరాలు పరిశీలించుకోవాలన్నారు. గుంటూరు నగరంలో ఎక్కువ బూత్‌లు ఉన్నాయని, అందువల్లే ప్రక్రియ కాస్త నెమ్మదిగా జరుగుతుందని అధికారులు ఆయనకు వివరించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలంటే అదనంగా ఏఈఆర్వోలు అవసరమని పేర్కొనగా.. ప్రతిపాదనలు పంపాలన్నారు. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఒక్కొక్కరే ఏఈఆర్వోలు ఉన్నారని, అదనంగా నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు పరిష్కరించేందుకు ఎక్కువ మంది ఏఈఆర్వోలు ఉంటే ఉపయోగకరమని తెలపగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సెలవుపై వెళ్లిన బీఎల్వోల వివరాలను మెడికల్ బోర్డుకు పంపాలని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి వాటిని డిజిటలైజ్ చేయడాన్ని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌కు సంబంధించి తుది జాబితా పంపాలని అధికారులకు సూచించారు. తొలుత జిల్లాలో సర్ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ తదితర అంశాలపై కలెక్టర్ సాయికాంత్ వర్మ ఆయనకు వివరించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్, డీఆర్వో ఖాజావలి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భానుప్రకాష్ ఏటూరు, పక్కన రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్, కలెక్టర్ సాయికాంత్ వర్మ తదితరులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డ్రైస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ప్రసన్న ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ అబ్బూరి వంశీ కృష్ణ,** తండ్రి : భాస్కరరావు, ఫ్లాట్ నెం.ఎ3, సాయి సునంద టవర్స్, పట్టాభిపురం, 2వ లైన్, గుంటూరు - 522006. **హామీదారు : శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ,** ఫ్లాట్ నెం.ఎ3, సాయి సునంద టవర్స్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు - 522006. **చేరొక చిరునామా: శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ,** భర్త: తిరుపతయ్య, దేవరపల్లి గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా - 523169 వారు **డిమాండ్ నోటీసు తేది.27-01-2023** ప్రకారం **తేది.27-01-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.91,79,494/-** (అక్షరాల తొంభై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) **+ తేది.28.01.2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనాత్మక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఏది ఉన్నదో అదీ" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.21-07-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రామిరెడ్డి నగర్, నల్లపాడు గ్రామ డి.నెం.118, సమీప డోర్ నెం.26-39-129/36ఎ, ఫ్లాట్ నెం.6 లోని 291.6 చ.గ.(లు) (వాస్తవంగా 281.5 చ.గ.(లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10311/2014, తేది.30.07.2014 ప్రకారం శ్రీమతి కొరిటాల ద్రాక్షాయమ్మ, భర్త : తిరుపతయ్య గారికి చెందినది. **హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు - 35 అ॥ల, **దక్షిణం :** ఫ్లాట్ నెం.7 - 75 అ॥ల, **పడమర :** ఫ్లాట్ నెం.2 - 35 అ॥ల, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.5 - 75 అ॥ల. **హద్దులు (వాస్తవంగా): తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు - 34 అ॥ల, **దక్షిణం :** ఫ్లాట్ నెం.7 - 75 అ॥ల, **పడమర :** ఫ్లాట్ నెం.2 - 33'.07" అ॥ల, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.5 - 75 అ॥ల.

రిజర్వు ధర : రూ.61,00,000/- ధరావత్తు : రూ.6,10,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 21-07-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:29-06-2026 నుండి 20-07-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 24-06-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రూ.60 లక్షలతో సీసీ ప్లాట్‌ఫాం నిర్మాణం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని కుంచనపల్లి ఆంధ్రరత్న పంపింగ్ స్కీం మార్గంలో మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు రహదారికి అవసరమైన ప్లాట్‌ఫాం నిర్మాణ పనులకు తెదేపా నాయకులు బుధవారం భూమిపూజ నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఈప్రాంత ప్రజల సౌకర్యార్థం స్మార్ట్‌స్ట్రీట్ అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం సిమెంటు ప్లాట్‌ఫామ్ నిర్మాణానికి రూ.60 లక్షలు నిధులు కేటాయించారని తెదేపా పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, ఇట్టా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో తెదేపా నాయకులు

ఎట్టకేలకు 'అమ్మ'కు విముక్తి

చేబ్రోలు, న్యూస్‌టుడే: అయిదేళ్ల తరువాత అమ్మ విగ్రహానికి విముక్తి లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో గుంటూరు-పొన్నూరు రోడ్డు వెంట చేబ్రోలులో పంచాయతీ నిధులు సుమారు రూ.5 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా ఓ సెంటర్‌ను నిర్మించారు. అందులో ప్రతి 15 రోజులకు ఒక సారి గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వచ్చే గుడ్లు, బాలామృతం, పాలు అందజేశారు. దీనికి చిహ్నంగా ఈ కేంద్రంలో చంటి బిడ్డకు పాలు ఇస్తున్న అమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చాక అప్పటి పంచాయతీ అధికారులు స్థలం ఆక్రమణ పేరుతో ఆ సెంటర్‌ను ధ్వంసం చేసి విగ్రహాన్ని ఘనవ్యర్థాల కేంద్రంలో పడేశారు. ఈ విగ్రహాన్ని తిరిగి పంచాయతీ భవనం ముందు ఇప్పుడు నెలకొల్పారు. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చేబ్రోలు పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విగ్రహం

'నగదు ఎగ్గొట్టే ఉద్దేశంతోనే మాపై ఫిర్యాదు'

పెదకాకాని, న్యూస్‌టుడే : చిట్టీల నిర్వాహకురాలి తప్పుడు ఫిర్యాదుపై బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన ఓ మహిళ ఎలాంటి అనుమతి లేకుండా చిట్టీలు నిర్వహించేది. దీంతోపాటు అధిక వడ్డీ ఆశ చూపి సుమారు 60 మందికి పైగా గ్రామస్థుల నుంచి నగదు తీసుకుంది. సుమారు రూ.6 కోట్ల వరకు వసూలు చేసింది. ఈ సొమ్ముతో ఇతర ప్రాంతాల్లో ఆస్తులు కొనుగోలు చేసింది. అప్పు ఇచ్చినవారు, చిట్టీలు పాడుకున్న వారు నగదు అడుగుతుంటే అదిగో ఇదిగో అని కాలయాపన చేస్తుండగా..రెండేళ్ల కిందట పెదకాకాని పోలీస్‌స్టేషన్‌లో ఆమెపై కేసు నమోదైంది. తీరా చిట్టీల నిర్వాహకురాలు తనపై దాడులకు పాల్పడే అవకాశం ఉందంటూ బాధితులపైనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలిసి బాధితులు..తమపై కేసులు బనాయించి నగదు ఎగ్గొట్టాలనే ఉద్దేశంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారంటూ పెదకాకాని పోలీస్‌స్టేషన్ వద్ద వారు ఆందోళన చేపట్టారు. దీనిపై న్యాయం జరిగేలా చూస్తానని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

పెదకాకాని పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న బాధితులు

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయాలని జేఏసీ నాయకుడు సుబ్బారావు అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఆర్టీసీ బస్టాండులో మధ్యాహ్న భోజన సమయంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. విద్యుత్తు బస్సుల పేరుతో ప్రైవేట్ ఆపరేటర్లకు ఆర్టీసీని అప్పగించడం వల్ల ప్రజలకు రవాణా కష్టాలు మరింత పెరుగుతాయన్నారు. జేఏసీ నాయకుడు హరిప్రసాద్ మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం ద్వారా వచ్చిన సమస్యల్ని అధికారులు జేఏసీ నాయకులతో చర్చించి పరిష్కరించాలన్నారు. పెండింగులో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని పేర్కొన్నారు. మండవ రాజేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో స్థితిగతులపై ప్రభుత్వానికి సరైన నివేదిక అందటం లేదన్నారు. ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోల మూసివేత నిర్ణయం సరైనది కాదని, డిపోల మూసివేత విధానాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో రత్నాకర్, లక్ష్మీ, చిన్నబ్బాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండులో ఉద్యోగ సంఘ నాయకుల ధర్నా

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సివిల్ సప్లయిస్ ముఠా కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చిన్న ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం గుంటూరులోని సివిల్ సప్లయిస్ గోదాముల వద్ద ముఠా కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. చిన్న ఆంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పని మానేసి కార్మికులు సమ్మె నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పటికైనా సివిల్ సప్లయిస్ కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌బాబు మాట్లాడుతూ బిల్లులు ప్రతి నెలా 10వ తేదీలోగా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల అంజిబాబు మాట్లాడుతూ ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కూలి రేట్ల పెంపుదలపై చర్చలు జరపకుండా కాలం వృథా చేయడం సరికాదన్నారు. కూలి రేట్ల పెంపుపై కొత్త ఒప్పందం వెంటనే చేసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల మరియదాసు, నాయకులు ప్రకాష్, దానం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న చిన్న ఆంజనేయులు, సురేష్‌బాబు, అంజిబాబు, మరియదాసు

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులో వ్యాపారి అరెస్టు

నిందితుడిపై ఇదే తరహాలో 16 కేసులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పేదల రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గంలో సేకరించి, వాటిని నల్లబజారుకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారి గొంది అశోక్‌ను అరెస్టు చేసినట్లు తెనాలి గ్రామీణ ఎస్సై ఆనంద్ తెలిపారు. పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 13న అంగలకుదురు వద్ద 79 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని మినీ లారీ, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామని, ఆ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అశోక్ అప్పటినుంచి పరారీలో ఉన్నాడన్నారు. ఇతని కదలికపై నిఘా ఉంచి మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నామని, అశోక్‌పై తెనాలి పట్టణ, గ్రామీణ, కొల్లిపర, కొల్లూరు, వట్టిచెరుకూరు ప్రాంతాల్లో రేషన్ బియ